ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆరోగ్యం, వైద్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీ, సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ పార్టనర్‌షిప్ రంగాలలో సహకారం కోసం భారతదేశం, సింగపూర్ నాలుగు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.
2. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు.
3. ఎలాంటి అనూహ్య సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు సాయుధ దళాల అగ్ర కమాండర్లను కోరారు.
4. రెండు రోజుల ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు 2024 ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభమైంది.

**REV. EVE. PM- TALKS SINGAPORE**

ఆరోగ్యం, వైద్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో భారతదేశం-సింగపూర్ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ పార్టనర్‌షిప్ రంగంలో సహకారం కోసం భారతదేశం, సింగపూర్ నాలుగు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారతదేశం యాక్ట్ ఈస్ట్ పాలసీకి పెద్ద ఊపునిచ్చే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తమ సంబంధాలను పెంచుకోవడానికి రెండు దేశాలు అంగీకరించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్

వాంగ్ మధ్య ఈరోజు ప్రతినిధి స్థాయి చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. సింగపూర్‌లో జరిగిన చర్చల సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించారు. ఆర్థిక సంబంధాలలో బలమైన పురోగతిని సమీక్షిస్తూ, రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల రాకడలను మరింత విస్తరించాలని ఇరుపక్షాలు పిలుపునిచ్చారు. భారత ఆర్థిక వ్యవస్థలో దాదాపు 160 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో సింగపూర్ భారతదేశానికి ప్రముఖ ఆర్థిక భాగస్వామిగా ఉందని నరేంద్రమోదీ వెల్లడించారు. ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడానికి ఇరు దేశాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయాలని ఇద్దరు నేతలు పిలుపునిచ్చారు.

NSD

**PM:**

గత పదేళ్ల కాలంలో దేశంలో సౌర విద్యుత్ సామర్థ్యం 32 రెట్లు పెరిగిందని, 2030 నాటికి దేశం 500 గిగా వాట్ల సంప్రదాయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి దోహదపడుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.  మొదటి అంతర్జాతీయ సౌరశక్తి ఉత్సవాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. గత కొన్నేళ్లలో హరిత ఇంధన రంగంలో భారత్ అనేక భారీ విజయాలను సొంతం చేసుకుందని, సంప్రదాయేతర ఇంధన రంగంలో జి-20 దేశాల ప్యారిస్ ఒప్పందాన్ని అమలు చేసిన తొలి దేశంగా భారత్ నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతన సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ... సోలార్ ఆధారిత భవిష్యత్తు కోసం అందరు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

**NSD**

**TEACHERS DAY LEAD:**

దేశ వ్యాప్తంగా ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5ని జాతీయ

ఉపాధ్యాయ దినోత్సవంగా పాటిస్తారు. ఈ సాయంత్రం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ ఉపాధ్యాయ అవార్డు 2024 కింద 82 మంది ఉపాధ్యాయులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలకు మహిళలను గౌరవించే సత్ప్రవర్తనను అలవాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సమ్మిళిత విద్యను అందిస్తున్నందుకు ఉపాధ్యాయులను రాష్ట్రపతి అభినందించారు.

NSD

**SHIVRAJ- FLOOD**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఈరోజు విజయవాడతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధిత ప్రాంతాలను సందర్శించి అక్కడి ప్రజలు, రైతులతో మాట్లాడారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి విజయవాడలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రేపు తెలంగాణలోని వరద బాధిత ఖమ్మం జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల్లో కేంద్ర మంత్రి పర్యటించి అక్కడి ప్రజలతో చర్చించి పంట నష్టాన్ని అంచనా వేయనున్నారు. ఈ సంక్షోభ సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వరద బాధిత ప్రాంతాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తుందని శివరాజ్ సింగ్ చెప్పారు.

NSD

**LUCKNOW-RAJNATH SINGH**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలు, బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితి వంటి సంఘటనలను విశ్లేషించి, ఎలాంటి అనూహ్య సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు సాయుధ దళాల అగ్ర కమాండర్లను కోరారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అత్యున్నత స్థాయి సైనిక నాయకత్వ సమావేశం జాయింట్

కమాండర్ల సభ రెండవ, చివరి రోజు సమావేశానికి రక్షణ మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశం శాంతిని ప్రేమించే దేశమని, శాంతిని కాపాడేందుకు సాయుధ బలగాలు యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. ఉత్తర సరిహద్దు వెంబడి ఉన్న పరిస్థితి, ప్రాంతీయ శాంతి, సుస్థిరతకు ముప్పుగా పరిణమిస్తున్న పొరుగు దేశాల పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, సీనియర్ సైనిక నాయకత్వం మరింత సమగ్రమైన, లోతైన విశ్లేషణ కలిగి ఉండవలసిన ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు.

NSD

**AI SUMMIT:**

రెండు రోజుల పాటు జరిగే ప్రపంచ కృత్రి మేధో సదస్సు 2024 ఈ ఉదయం హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (HICC)లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ ను కృత్రిమ మేధస్సుకు కేంద్రంగా రూపొందడానికి సంసిద్ధంగా ఉందని అన్నారు. సమగ్ర కృత్రిమ మేధ ప్రణాళికను ఆవిష్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎఐ భాగస్వామ్యులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉద్దేశించిన AI ఇన్నోవేషన్, ఇంప్లిమెంటేషన్ AI రోడ్ మ్యాప్ ను ఆయన విడుదల చేశారు. ఇందులో భాగంగా 25 కార్యక్రమాలను పొందుపరిచారు. AI అనుకూల పరిస్థితులను వృద్ధి చేసేందుకు హైదరాబాద్ ను జాతీయ కేంద్రంగా మలిచేందుకు నూతన కార్యాచరణను అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సదస్సులో పాల్గొనడానికి పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ కంపెనీల నుండి ప్రపంచవ్యాప్తంగా 2 వేల మంది ప్రతినిధులు 2 రోజుల సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో 150 సమాంతర సెషన్లు, కార్యక్రమాలు, ఉపన్యాసాలు జరుగుతున్నాయి.

**MSM/MSL**

**GOYAL-UDYOG SAMAGAM**

వాణిజ్య, వ్యాపారాలను సులభతరం చేయడానికి, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి స్థానిక స్థాయిలో సంస్కరణలు రావలసిన ఆవశ్యకత ఉందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నొక్కి చెప్పారు. న్యూ ఢిల్లీలో పరిశ్రమలు, వాణిజ్య మంత్రుల సదస్సు, ఉద్యోగ్ సమాగం-2024కి గోయల్ అధ్యక్షత వహించి మాట్లాడిన సందర్భంగా వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక కింద అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించారు. రెగ్యులేటరీ కాంప్లియాన్స్ బర్డెన్ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలిగించే కాలం చెల్లిన నిబంధనలను సరళీకృతం చేయడానికి, డిజిటలైజ్ చేయడానికి, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బుక్‌లెట్ లో పొందుపరిచారు.

NSD

**REV. EVE CENTRE-ONION**

ఉల్లిపాయల ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, దేశ రాజధాని ప్రాంతం ఢిల్లీ, ముంబైలలో కిలో ఒక్కింటికి 35 రూపాయల సబ్సిడీ రేటుతో ఉల్లి విక్రయాన్ని కేంద్రం ఈరోజు ప్రారంభించింది. భారత జాతీయ సహకార వినయోగదారుల సమాఖ్య, జాతీయ వ్యవసాయ సహకార సమాఖ్య, ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, కేంద్రీయ భండార్, సఫాల్ అవుట్‌లెట్‌లు, మొబైల్ వ్యాన్‌లు, రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా ఉల్లిపాయలు విక్రయిస్తున్నారు. దేశ రాజధానిలోని కృషి భవన్‌లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మొబైల్ వ్యాన్‌లను జెండా ఊపి ప్రారంభించారు. వినియోగదారులకు ఉల్లి సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం బఫర్ స్టాక్ నుంచి విడుదల చేస్తోందని మంత్రి తెలిపారు. ఢిల్లీ, ముంబైతో పాటు, కేంద్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో కోల్‌కతా, భువనేశ్వర్, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, గౌహతి, రాయ్‌పూర్‌లలో కూడా వంటకు ఉపయోగించే నిత్యావసర వస్తువులను విక్రయించబోతోంది.

NSD

**EVE J&K 3RD PHASE NOTIFICATION**

జమ్మూ కాశ్మీర్ శాసనసభ 3వ విడత ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం ఈరోజు

నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విడతలో కుప్వారా, బారాముల్లా, బందిపొర, ఉదంపూర్, కథువా, సాంబా, జమ్మూ జిల్లాల్లో 40 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతాయి. కాశ్మీర్ డివిజన్ లో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరు తేది సెప్టెంబర్ 12 కాగా, నామినేషన్ల పరిశీలన ఆ మరుసటి రోజు జరుగుతుంది. సెప్టెంబర్ 17 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఈ విడత ఎన్నికలు అక్టోబర్ 1వ తేదిన జరుగుతాయి.

NSD

**EVE PARALYMPICS**

పారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్ లో ఈరోజు భారత క్రీడాకారులు షూటింగ్, విలువిద్య, అథ్లెటిక్స్, పవర్ లిఫ్టింగ్, జూడో పోటీల్లో పతకాల కోసం పాటి పడతారు. పురుషుల 60 కిలోల జె1 క్వార్టర్ ఫైనల్ లో భారత ఆటగాడు కపిల్ పర్మార్ సెమీ ఫైనల్ కు చేరుకున్నారు. క్వార్టర్ ఫైనల్ లో ఆయన వెనిజులా క్రీడాకురుడు మార్కస్ డెన్ని బ్లాన్కో ను ఓడించాడు. జూడోలో మహిళల 48 కిలోల జె2 క్వార్టర్ ఫైనల్ లో కోకిల పోటీ నుంచి వైదొలగవలసి వచ్చింది. విలువిద్యలో హర్విందర్ సింగ్, పూజా జత్యన్ లు మిక్స్ డ్ టీమ్ రికర్వ్ ఓపెన్ 1/8 ఎగ్జామినేషన్ మ్యాచ్ లో క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నారు.